# ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు , పెన్షనర్ లకు ఆరోగ్య కార్డులు - అవగాహన

## EMPLOYEE HEALTH CARE FUND SCHEME( CASHLESS TREATMENT) HIGHLIGHTS

రాష్ట్రం లోని ప్రభుత్వ ఉద్యోగులకు, స్థానిక సంస్థలలోని ప్రొవిన్షలైజ్డ్ గేజేటెడ్, నాన్ గెజిటెడ్ , క్లాసు  4 స్థాయి ఉద్యోగ ఉపాధ్యాయులకు, సర్వీసు పెన్షనర్ లకు, ఫ్యామిలీ పెన్షనర్ లకు, పునర్నియామకం పొందిన సర్వీసు పెన్షనర్ లకు 1 నవంబర్ 2012 నుండి నగదు రహిత ఆరోగ్య కార్డులు (CASH LESS TREATMENT) అమలు లోకి తెచ్చుటకు విధి విధానాలను మార్గదర్శకాలను ప్రభుత్వం GO. 184 మరియు GO.186 ద్వారా తేది 14/8/2012 న విడుదల చేసినది.

ఈ ఉత్తర్వులు CGHS (Central Govt Health Scheme), ESIS, RAILWAY, RTC POLICE శాఖకు అమలు పరుచుచున్న ఆరోగ్య భద్రతా పధకము వర్తించు ఉద్యోగులకు, Law Officers, ఫ్యామిలీ పెన్షనర్ ల పై ఆధారపడిన వారికి, విడిగా ఉంటున్న పిల్లలకు వర్తించవు.

### ఈ పధక లక్ష్యము మరియు చికిత్సా పరిమితి ::

- ఈ పథకము EMPLOYEE HEALTH CARE FUND SCHEME గా పివలబడుతుంది.
- మొదటి రెండు సంవత్సరాలకు ఈ పదకమును అమలు చేసే భాద్యత ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ కు అప్పగించబడినది.
- ఉద్యోగ ఉపాధ్యాయులకు నగదు లేని వైద్యం అందించుట దీని ప్రధాన లక్ష్యం.
- రాష్ట్ర వ్యాప్తం గా ఉన్న ఆరోగ్య శ్రీ నెట్వర్క్ ఆసుపత్రులలో inpatient గా, ధీర్గకాల చికిత్స అవసరమగు వ్యాధులకు Out Patient గా చికిత్స తీసుకొనవచ్చు.
- ఈ పదకమునకు అవసరమగు నిధులను 40% ఉద్యోగులు చెల్లించే ప్రీమియం నుండి, మరియు 60% ప్రభుత్వం సమకూర్చును.
- దీర్ఘకాల వ్యాధులతో సహా అన్ని రకాల వ్యాధులకు ఆసుపత్రిలో చేరిన తేది నుండి డిస్చార్జ్ చేసిన తరువాత 10 రోజుల వరకు అగు అన్ని రకాల చికిత్సలు పాకేజ్ గా పరిగణించబడును. ఈ పధకము ప్రవేశ పెట్టుటకు పూర్వం ఉన్న వ్యాధులకు కుడా ఈ పదకములో చికిత్స కు అనుమతించబడును.
- ఈ పదకము వర్తించు ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ లు, ఫ్యామిలీ పెన్షనర్ లు దీనిలో విధిగా చేరాలి. ప్రీమియం ను చందాల రూపంలో జీతపు బిల్లులలో చెల్లించాలి
- భార్య భర్త ఇరువురు ఈ పధకము నకు అర్హులు ఐతే, ఇరివురు కుడా ఈ పదకములో చేరాలి. ఐతే వారి ఆధారితుల జాబితాలో పేర్లు సారూప్యం గా ఉండరాదు. (ఒకరి జాబితాలో ఆధారితుల పేర్లు వేరొకరి జాబితాలో ఉండరాదు)

### వైద్య ఖర్చు పరిమితి

- ఒక కుటుంబం నకు సంవత్సరానికి గాను గరిష్టం గా 3 లక్షల వరకు అనుమతించబడును.

### కుటుంబ సభ్యులు మరియు ఆధారితులు

- ఈ పదకము వర్తించు ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ లు, ఫ్యామిలీ పెన్షనర్ లు దీనిలో విధిగా చేరాలి. ప్రీమియం ను చందాల రూపంలో జీతపు బిల్లులలో చెల్లించాలి
- భార్య భర్త ఇరువురు ఈ పధకము నకు అర్హులు ఐతే, ఇరివురు కుడా ఈ పదకములో చేరాలి. ఐతే వారి ఆధారితుల జాబితాలో పేర్లు సారూప్యం గా ఉండరాదు. (ఒకరి జాబితాలో ఆధారితుల పేర్లు వేరొకరి జాబితాలో ఉండరాదు)
- కుటుంబ సభ్యులు గా ఈ క్రింది వారిని పరిగణించబడును:
- పూర్తి గా ఆధార పడిన కన్నా తల్లితండ్రులు లేదా పెంపుడు తెల్లితండ్రులు (ఎవరో ఒక జంట మాత్రమె)

- చట్టబద్ధం గా వివాహం చేసుకున్న ఒక భార్య మరియు ఆమె పై ఆధార పడిన తల్లి తండ్రులు (పురుష ఉద్యోగి విషయం లో )
- స్త్రీ ఉద్యోగి / పెన్షనర్ విషయం లో, ఆమె పై ఆధార పడిన ఆమె భర్త మరియు అతని తల్లి తండ్రులు.
- పూర్తి గా ఆధార పడిన పిల్లలు. (స్వంత / సవతి /పెంపుడు పిల్లలతో సహా)
- నిరుద్యోగ ఆడ పిల్లలు వారి వయస్సు తో నిమిత్తం లేకుండా (అవివాహితులు / విధవరాండ్రు / భర్త చే వదిలి వేయబడిన వారు deserted / విడాకులు పొందినవారు )
- అదే నిరుద్యోగ మగ పిల్లలు ఐతే 25 సంవత్సరాల వయస్సు లోపల ఉన్న వారు మరియు వయస్సు తో సంబంధం లేకుండా ఉద్యోగం నకు పనికి రానివిధం గా అంగవైకల్యం ఉన్న వారు ఆధారితులు గా పరిగణించబడుతారు.

## హెల్త్ కార్డ్స్ కు అప్లై చేయుట మరియు జారిచేయు విధానము:

- అర్హులు అందరు ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా నిర్వహించబడే వెబ్సైటు లోని HMRS -ES ద్వారా 10.9.2012 నుండి e-form ద్వారా Online లో తమ వివరాలు నింపవలసి ఉంటుంది.
- ట్రెజరీ వారు ఇచ్చిన 7 అంకెల ID నంబర్ యూజర్ ఐడి గా ఉపయోగించుకుని లాగిన్ అవ్వలసి ఉంటుంది.
- పాస్ వర్డ్ తమతమ డి డి వో ల నుండి పొందవలెను.
- మొదటిసారి లాగిన్ ఐన తరువాత తమ పాస్ వర్డ్ ను మార్చుకోనవచ్చును.
- తమ దరఖాస్తులను,తమ కుటుంబ సభ్యుల యొక్క అన్ని వివరాలు, ఆదార్ కార్డ్ నంబర్ లేదా ఎన్రోల్ మెంట్ నంబర్, డిజిటల్ పాస్ పోర్ట్ ఫోటోలు, ఉద్యోగి సర్వీసు రిజిష్టర్ లోని మొదటి రెండు పేజిలు (ఉద్యోగి వివరాలు నమోదు చేసియున్న పేజిలు అనగా 1,2, లేదా 4,5..) స్కాన్ చేసి అప్ లోడ్ చెయ్యాలి.
- రేషన్ కార్డ్ ఉంటె దానిని కుడా స్కాన్ చేసి అప్ లోడ్ చెయ్యాలి.
- తరువాత అప్లికేషను నంబర్ ను పొంది దానిని ప్రింట్ తీసుకోవాలి.
- ప్రింట్ అవుట్ నకలు పై సంతకం చేసి దానిని కుడా స్కాన్ చేసి e-form తో జతపరిచి Online లో పంపాలి.
- దీనిని సంతకం చేసి సంబంధిత DDO కు సమర్పించాలి.Online లో పంపిన ఫారం సంభందిత DDO కు కుడా చేరును.
- DDO/STO/APPO లు ఆన్ లైన్ ఫారం లను, సమాచారమును Validate చేసి అప్లికేషను ను Register చేస్తారు. చిన్న చిన్న తప్పులను వారే సవరించవచ్చు.
- ఎక్కువ తప్పులు ఉంటె దరఖాస్తు ను Reject చేసి తిరిగి నింపమని పంపవచ్చు.
- కంప్యూటర్ knowledge లేని వారి ధరఖాస్తులని DDO/STO లు స్వయంగా సదరు ఉద్యోగి సహకారంతో ఆన్ లైన్ లో నిమ్పవచ్చును
- ఆధార కార్డ్ లు జారి చెయ్యుటకు గాను అన్ని మండల డివిజన్ కేంద్రాలలో సెంటర్ లు ఏర్పాటు చెయ్యాలని పౌర సరఫరా శాఖకు ఆదేశాలను ప్రభుత్వం జారి చేసినది.

- **Note: ఉద్యోగులు చెల్లించ వలసిన నెలవారీ ప్రీమియం వివరాల కొరకు ప్రభుత్వం ప్రత్యేక జివో జారిచేయ్యును**